
# జనవరి10న110 నంబర్ డే

## ఎమర్జెన్సీ నంబర్

# 110కి డయల్



### ఇలాంటి సంఘటన జరిగినపుడు110కి డయల్ !

**110కి డయల్**

- ఇంట్లోకి దొంగలు పడ్డప్పుడు! (దొంగను చూసినపుడు)
- మీ బ్యాగ్ లేదా పర్సును దొంగలించినపుడు!
- గొడవ జరిగినపుడు! (మీపై దాడి జరిగినపుడు)
- రోడ్డు ప్రమాదం జరిగినపుడు ! (యాక్సిడెంట్ )
- ఎవరైనా రోడ్డుపై స్పృహ తప్పిపడిపోయినపుడు !
- అనుమానాస్పద వ్యక్తి లేదా కారు వంటివి ఉన్నపుడు!















## #9110

**షార్ప్ క్యూ ఇచి ఇచి జీరో**

### ఎమర్జెన్సీకానీ విషయాలపై పోలీసును సంప్రదించు కొరకై డయల్ చేయండి

- మోసం లేదా మోసపూరిత వ్యాపార పద్ధతుల పై సంప్రదించుటకు
- జంక్ మెయిల్ లేదా స్పామ్ మెయిల్ వల్ల ఏదైనా నష్టం వాటిల్లినపుడు
- ఇరుగుపొరుగు వాళ్ళద్వారా ఏమైనా ఇబ్బందులు ఎదురైనపుడు మొదలగు వాటికై

# (షార్ప్) సౌకర్యం లేని ఫోన్ ద్వారా మాట్లాడాలనుకునే వారు 076-442-0110 కి డయల్ లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్ ని సంప్రదించండి.

తొయమ ప్రిఫెక్చరల్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ కమ్యూనికేషన్ కమాండ్ డివిజన్

# 110కి డయల్ చేసినప్పుడు…

24 గంటల పాటు అందుబాటులో ఉండే ఇన్ ఛార్జ్ పోలీస్ అధికారి మీకు స్పందిస్తారు!



- మీ దేశం పేరు ? (భాష నిర్ధారణకై )
- మీరు ఉన్నప్రదేశం పేరు ? (అడ్రస్ లేదా లక్ష్యాన్నిచేరుటకు ఉపకరించే దుకాణం, భవనం పేరు మొదలైనవి )
- ఇది సంఘటనా లేక ప్రమాదమా (యాక్సిడెంట్)?
- ఇప్పుడే జరిగిన సంఘటనా (ప్రమాదమా)?
- నేరస్థుడు ఎవరు? (పురుషుడు /స్త్రీ , వ్యక్తుల సంఖ్యవయసు, ఎలాంటి బట్టలు మరియు ఏ దిశలో తప్పించుకొని వెళ్ళిపోయాడు)
- ఎటువంటి నష్టం జరిగింది. ఇప్పుడు ఎలాంటి పరిస్థితి ఉంది ?

అదే సమయంలో…



మీరు అందించే రిపోర్ట్ వింటూ , మరొక అధికారి మీ సమాచారాన్ని పోలీస్ పెట్రోలింగ్ కారుకు చేరవేయడం జరుగుతుంది. కాబట్టి ప్రశాంతంగా మా ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

## సెల్ ఫోన్ నుండి 110కి డయల్,

- GPSఫంక్షన్ ద్వారా మీరు రిపోర్ట్ చేస్తున్నప్రదేశాన్నికొంతవరకు కనిపెట్టవచ్చుకానీ, మీరు వాడే సెల్ ఫోన్ లేదా ప్రదేశాన్నిబట్టి దాని ఖచ్చితత్వం మారే అవకాశం ఉంది.

  కావున మీకు దగ్గరలో ఉన్నభవనం పేరు లేదా ట్రాఫిక్ సిగ్నల్ పేరు తెలియచేయండి.
- మీరు నడుస్తూ మాతో మాట్లాడితే మీరు ఉన్నప్రదేశాన్నికనిపెట్టడం మాకు కష్టమవుతుంది కాబట్టి వీలైనంతవరకు ఒకేచోట ఉండి సమాచారం అందించండి.



## పొరపాటున110కి డయల్ చేసినప్పుడు,

వెంటనే ఫోన్ కట్ చేయకుండా, పొరపాటున డయల్ చేశానని మాకు తెలియచేయండి!

### మీరు రిపోర్ట్ చేస్తున్న ప్రదేశం యొక్క అడ్రస్ తెలియకపోతే...

※ దగ్గరలో కరెంటు స్థంభం ఉంటే అడ్రస్ తెలుసుకోవచ్చు!
పెుకురికు కరెంటు మార్క్ఉన్న ప్లేట్ నంబర్ (కుడివైపున ఉన్న చిత్రం లో చూపినట్లు ) ను తెలియచేయండి.
(మా సిబ్బంది అడుగుతారు)




※ సంఘటన ప్రదేశాన్నిచేరుటకు ఉపయోగపడే వాటిని తెలియచేయండి.
ట్రాఫిక్ సిగ్నల్, కన్వీనియెంట్ స్టోర్, స్కూల్, హాస్పిటల్,బిల్డింగ్, స్టోర్ మొదలైనవి.